# ఎఫ్ఐఆర్ నమోదు కోసం ఠాణాకు వెళ్లనవసరం లేదు

## కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి




**శంకరపట్నం:** ప్రజల సౌకర్యార్థం పోలీసులు కీలక సూచనలు చేశారు. కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు కోసం తప్పనిసరిగా ఠాణాకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. కొన్ని కేసుల్లో ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు అందజేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. కుటుంబ తగాదాలు, చిన్నపాటి గొడవలు, ఆస్తి వివాదాలు వంటి అంశాల్లో ముందుగా పోలీసులను సంప్రదించడం ద్వారా పరిష్కారం సాధ్యమవుతుందని సూచించారు. అయితే తీవ్రమైన నేరాలు, అత్యవసర పరిస్థితుల్లో మాత్రం వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు. మీ నివాసం, ఉద్యోగ స్థలం లేదా సంఘటన జరిగిన ప్రదేశానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులతో సహకరించాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి కోరారు

# విద్యార్థినులు ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలి

- చెన్నూరు బాలికల పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు
- ఒత్తిడికి లోనై ఆత్మహత్యాయత్నాలకు పాల్పడవద్దని సూచన



**మంచిర్యాల :** విద్యార్థినులు మానసిక ఒత్తిడిని జయించి, ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని చెన్నూరు ఇన్ స్పెక్టర్ బన్సీలాల్ సూచించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇటీవల పాఠశాలలో చోటుచేసుకున్న ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నం వంటి ఘటనల నేపథ్యంలో విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్, షీ టీమ్ ఎస్ఐలు హైమ, ఉషారాణి మాట్లాడుతూ.. పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఓటమి చెందడం జీవితాంతం ప్రభావం చూపదని, అది ఒక నేర్చుకునే ప్రక్రియ మాత్రమేనని వివరించారు. సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వారితో పంచుకోవాలని, యోగా ద్వారా ఒత్తిడి తగ్గించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు 6303923700, 8712659385 సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలి: సీఐటీయూ

- నాలుగేళ్లుగా నిలిపివేయడంపై గుల్ల బాలాజీ ఆగ్రహం
- బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా నివాళులు



**మంచిర్యాల:** సింగరేణి కార్మికులకు అందజేయాల్సిన సీఎంపీఎఫ్ చిట్టీలను గత నాలుగైదు ఏళ్లుగా నిలిపివేయడంపై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు గుల్ల బాలాజీ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సీఐటీయూ వ్యవస్థాపక సభ్యులు బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం కస్తూరి చంద్రశేఖర్‌తో కలిసి మాట్లాడారు. చిట్టీలు ఇవ్వకపోవడం వల్ల కార్మికుల డబ్బులు పక్కదారి పడుతున్నాయా? అనే ఆందోళన వ్యక్తమవుతోందని, వడ్డీ రేట్ల విషయంలోనూ కార్మికులు నష్టపోతున్నారని దుయ్యబట్టారు. ఆన్‌లైన్ చేస్తున్నామని అధికారులు చెబుతున్నా, ఆచరణలో కార్మికులకు తమ నిల్వలపై స్పష్టత లేదని విమర్శించారు. వెంటనే పాత పద్ధతిలో చిట్టీలు అందజేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిళ్ళ శ్రీనివాస్, పెరుక సదానందం, విజయ్ పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది: కమిషనర్ ప్రియాంక

- ఈ నెల 10న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం
- ఏప్రిల్‌లోగా అర్హులైన జర్నలిస్టులకు కొత్త కార్డులు



**హైదరాబాద్/మంచిర్యాల :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. అక్రిడిటేషన్లపై వస్తున్న వార్తలతో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ నెల 10న నిర్వహించే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి ఏప్రిల్ మాసంలో కొత్త కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు. జిల్లా స్థాయిలోనూ ఈ నెలలోనే కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి కార్డులు మంజూరు చేస్తామని, అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# మల్లెపచ్చం వాగుపై వంతెన కోసం రైతుల ఎదురుచూపులు



**శంకరపట్నం:** మండలంలోని కేశవపట్నం గ్రామ పరిధిలోని మల్లెపచ్చం వాగుపై వంతెన నిర్మాణం కోసం రైతులు, గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. వాగుపై వంతెన లేకపోవడంతో సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వర్షాకాలంలో వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రైతులు తమ పొలాలకు చేరుకోలేకపోతున్నారు. దీంతో పంటల సాగు ఆలస్యం కావడం, కోతల సమయంలో నష్టాలు వాటిల్లుతున్నాయని రైతులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైదాపూర్ మార్గం ద్వారా చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం వల్ల సమయం, ఖర్చు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణంపై హామీలు ఇస్తున్న నాయకులు ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనుమతులు వచ్చినట్లు సమాచారం ఉన్నప్పటికీ పనులు నిలిచిపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మల్లెపచ్చం వాగుపై వంతెన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మొలంగూర్ పాఠశాలలో దృశ్యామాలిక ఆల్బమ్ అందజేత



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** మొలంగూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం గత మూడు సంవత్సరాలుగా పాఠశాలకు సంబంధించిన వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనాలు, ఫోటోలతో కూడిన దృశ్యామాలికను ఆల్బమ్ రూపంలో రూపొందించి ప్రధానోపాధ్యాయులు కంకణాల నీరజకు అందజేశారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, వివిధ స్థాయిలో సాధించిన విజయాలు, పాఠశాలకు సంబంధించిన విద్యా, ఇతర కార్యక్రమాల ఫోటోలు, పత్రిక క్లిప్పింగ్‌లను సేకరించి ఒక పుస్తక రూపంలో ఆల్బమ్‌గా రూపొందించి అందించడం మరిచిపోలేని అనుభూతిగా నిలుస్తుందని తెలిపారు. ఈ దృశ్యామాలిక తయారీలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పత్రిక క్లిప్పింగ్‌లకు సహకరించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు సహకరిస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు, యువజన సంఘ నాయకులు, దాతలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇదే సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, శ్రీనివాసరావు దేశ్ముఖ్, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సునీత, గీతరాణి, సరిత, సుమలత, సిఆర్పీ మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిష్కరణ దినోత్సవం

**కోర్విచెల్మ గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ**



**మంచిర్యాల :** భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట మండల పరిధిలోని కోర్విచెల్మ గ్రామంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. సోమవారం ఉదయం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మల్యాల రమేష్, కిష్టయ్య, బోనగిరి సత్తయ్య తదితరులు జెండాను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి వినోదు, అప్పని తిరుపతి, గౌడపు బీము, కారుకూరు సుధాకర్, ముద్దసాని మౌళి, కారుకూరి తిరుపతితో పాటు బూత్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి



- కోటపల్లి మండలంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య తనిఖీ
- ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్య పనుల పరిశీలన

**, మంచిర్యాల :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'ను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య ఆదేశించారు. సోమవారం మండలంలోని కోటపల్లి, మల్లంపేట, నీల్వాయి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరాను పరిశీలించారు. గ్రామాల్లో మురుగు కాలువలను నిత్యం శుభ్రం చేయాలని, ఇంటింటికీ చెత్త సేకరణ జరగాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నీల్వాయిలో నూతన పంచాయతీ భవనం, కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్, ఎంపీడీఓ కుమారస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపైనే వారసంత..

**రాకపోకలకు ఆటంకం**

**శంకరపట్నం:** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం జాతీయ రహదారిపై ప్రతి సోమవారం నిర్వహిస్తున్న వారసంత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రధాన రహదారిపైనే వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. రద్దీ పెరిగిన సమయంలో తరచూ ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై స్పందించి పంచాయతీ అధికారులు, కాంట్రాక్టర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థినులతో కలసి భోజనం చేసిన పోలీసులు



- పరీక్షలపై భయపడొద్దని సూచన
- హాస్టల్ విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ

**మంచిర్యాల :** విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు పోలీసులపై నమ్మకం మరింత బలపడేలా చెన్నూర్ రూరల్ సీఐ ఆర్. కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన అధికారులు అక్కడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్‌లోని భోజన వసతులను పరిశీలించిన అనంతరం విద్యార్థినుల మధ్య కూర్చొని వారితో మమేకమయ్యారు.

**ధైర్యంగా ముందుకు సాగాలని సూచన**

ఈ సందర్భంగా సీఐ కృష్ణ విద్యార్థినులతో మాట్లాడారు. చదువు ప్రాముఖ్యత, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. పరీక్షల ఫలితాల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. జీవితంలో ఓటములు సహజమని, వాటిని తట్టుకుని ముందుకు సాగాలే తప్ప ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.

**పోలీసుల నుంచి భరోసా**

విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందని, వారిలోని ఉత్సాహం చూసి సంతోషంగా అనిపించిందని సీఐ కృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ల ఫోన్ నంబర్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మహిళా కానిస్టేబుళ్లు మౌనిక, దీక్షిత, కానిస్టేబుల్ శ్రవణ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బీటీ రణదివే వర్ధంతి

- లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్
- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి



**మంచిర్యాల :** సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బీటీ రణదివే 36వ వర్ధంతిని మందమర్రిలో ఎస్సీకేఎస్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల రాజలింగు, చల్లూరి దేవదాస్, యూనియన్ కమిటీ సభ్యులు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్ నమోదు కోసం ఠాణాకు వెళ్లనవసరం లేదు

## కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి




**శంకరపట్నం:** ప్రజల సౌకర్యార్థం పోలీసులు కీలక సూచనలు చేశారు. కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు కోసం తప్పనిసరిగా ఠాణాకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. కొన్ని కేసుల్లో ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు అందజేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. కుటుంబ తగాదాలు, చిన్నపాటి గొడవలు, ఆస్తి వివాదాలు వంటి అంశాల్లో ముందుగా పోలీసులను సంప్రదించడం ద్వారా పరిష్కారం సాధ్యమవుతుందని సూచించారు. అయితే తీవ్రమైన నేరాలు, అత్యవసర పరిస్థితుల్లో మాత్రం వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు. మీ నివాసం, ఉద్యోగ స్థలం లేదా సంఘటన జరిగిన ప్రదేశానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులతో సహకరించాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి కోరారు

# మల్లెపచ్చం వాగుపై వంతెన కోసం రైతుల ఎదురుచూపులు



**శంకరపట్నం:** మండలంలోని కేశవపట్నం గ్రామ పరిధిలోని మల్లెపచ్చం వాగుపై వంతెన నిర్మాణం కోసం రైతులు, గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. వాగుపై వంతెన లేకపోవడంతో సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వర్షాకాలంలో వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రైతులు తమ పొలాలకు చేరుకోలేకపోతున్నారు. దీంతో పంటల సాగు ఆలస్యం కావడం, కోతల సమయంలో నష్టాలు వాటిల్లుతున్నాయని రైతులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైదాపూర్ మార్గం ద్వారా చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం వల్ల సమయం, ఖర్చు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణంపై హామీలు ఇస్తున్న నాయకులు ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనుమతులు వచ్చినట్లు సమాచారం ఉన్నప్పటికీ పనులు నిలిచిపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మల్లెపచ్చం వాగుపై వంతెన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థినులు ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలి

- చెన్నూరు బాలికల పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు
- ఒత్తిడికి లోనై ఆత్మహత్యాయత్నాలకు పాల్పడవద్దని సూచన



**మంచిర్యాల :** విద్యార్థినులు మానసిక ఒత్తిడిని జయించి, ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని చెన్నూరు ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ సూచించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇటీవల పాఠశాలలో చోటుచేసుకున్న ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నం వంటి ఘటనల నేపథ్యంలో విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్, షీ టీమ్ ఎస్ఐలు హైమ, ఉషారాణి మాట్లాడుతూ.. పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఓటమి చెందడం జీవితాంతం ప్రభావం చూపదని, అది ఒక నేర్చుకునే ప్రక్రియ మాత్రమేనని వివరించారు. సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వారితో పంచుకోవాలని, యోగా ద్వారా ఒత్తిడి తగ్గించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు 6303923700, 8712659385 సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలి: సీఐటీయూ

- నాలుగేళ్లుగా నిలిపివేయడంపై గుల్ల బాలాజీ ఆగ్రహం
- బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా నివాళులు




**మంచిర్యాల:** సింగరేణి కార్మికులకు అందజేయాల్సిన సీఎంపీఎఫ్ చిట్టీలను గత నాలుగైదు ఏళ్లుగా నిలిపివేయడంపై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు గుల్ల బాలాజీ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సీఐటీయూ వ్యవస్థాపక సభ్యులు బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం కస్తూరి చంద్రశేఖర్‌తో కలిసి మాట్లాడారు. చిట్టీలు ఇవ్వకపోవడం వల్ల కార్మికుల డబ్బులు పక్కదారి పడుతున్నాయా? అనే ఆందోళన వ్యక్తమవుతోందని, వడ్డీ రేట్ల విషయంలోనూ కార్మికులు నష్టపోతున్నారని దుయ్యబట్టారు. ఆన్‌లైన్ చేస్తున్నామని అధికారులు చెబుతున్నా, ఆచరణలో కార్మికులకు తమ నిల్వలపై స్పష్టత లేదని విమర్శించారు. వెంటనే పాత పద్ధతిలో చిట్టీలు అందజేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిళ్ళ శ్రీనివాస్, పెరుక సదానందం, విజయ్ పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది: కమిషనర్ ప్రియాంక

- ఈ నెల 10న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం
- ఏప్రిల్‌లోగా అర్హులైన జర్నలిస్టులకు కొత్త కార్డులు



**హైదరాబాద్/మంచిర్యాల :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. అక్రిడిటేషన్లపై వస్తున్న వార్తలతో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ నెల 10న నిర్వహించే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి ఏప్రిల్ మాసంలో కొత్త కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు. జిల్లా స్థాయిలోనూ ఈ నెలలోనే కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి కార్డులు మంజూరు చేస్తామని, అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# మొలంగూర్ పాఠశాలలో దృశ్యామాలిక ఆల్బమ్ అందజేత



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** మొలంగూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం గత మూడు సంవత్సరాలుగా పాఠశాలకు సంబంధించిన వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనాలు, ఫోటోలతో కూడిన దృశ్యామాలికను ఆల్బమ్ రూపంలో రూపొందించి ప్రధానోపాధ్యాయులు కంకణాల నీరజకు అందజేశారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, వివిధ స్థాయిలో సాధించిన విజయాలు, పాఠశాలకు సంబంధించిన విద్యా, ఇతర కార్యక్రమాల ఫోటోలు, పత్రిక క్లిప్పింగ్‌లను సేకరించి ఒక పుస్తక రూపంలో ఆల్బమ్‌గా రూపొందించి అందించడం మరిచిపోలేని అనుభూతిగా నిలుస్తుందని తెలిపారు. ఈ దృశ్యామాలిక తయారీలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పత్రిక క్లిప్పింగ్‌లకు సహకరించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు సహకరిస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు, యువజన సంఘ నాయకులు, దాతలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇదే సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, శ్రీనివాసరావు దేశ్ముఖ్, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సునీత, గీతరాణి, సరిత, సుమలత, సిఆర్పీ మహేష్ పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపైనే వారసంత..

### రాకపోకలకు ఆటంకం

**శంకరపట్నం:** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం జాతీయ రహదారిపై ప్రతి సోమవారం నిర్వహిస్తున్న వారసంత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రధాన రహదారిపైనే వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. రద్దీ పెరిగిన సమయంలో తరచూ ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై స్పందించి పంచాయతీ అధికారులు, కాంట్రాక్టర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిష్కరణ దినోత్సవం

### కోర్విచెల్మ గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ



**మంచిర్యాల :** భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట మండల పరిధిలోని కోర్విచెల్మ గ్రామంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. సోమవారం ఉదయం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మల్యాల రమేష్, కిష్టయ్య, బోనగిరి సత్తయ్య తదితరులు జెండాను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి వినోదు, అప్పని తిరుపతి, గౌడపు బీము, కారుకూరు సుధాకర్, ముద్దసాని మౌళి, కారుకూరి తిరుపతితో పాటు బూత్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థినులతో కలసి భోజనం చేసిన పోలీసులు



- పరీక్షలపై భయపడొద్దని సూచన
- హాస్టల్ విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ

**మంచిర్యాల :** విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు పోలీసులపై నమ్మకం మరింత బలపడేలా చెన్నూర్ రూరల్ సీఐ ఆర్. కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన అధికారులు అక్కడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్‌లోని భోజన వసతులను పరిశీలించిన అనంతరం విద్యార్థినుల మధ్య కూర్చొని వారితో మమేకమయ్యారు.

**ధైర్యంగా ముందుకు సాగాలని సూచన**

ఈ సందర్భంగా సీఐ కృష్ణ విద్యార్థినులతో మాట్లాడారు. చదువు ప్రాముఖ్యత, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. పరీక్షల ఫలితాల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. జీవితంలో ఓటములు సహజమని, వాటిని తట్టుకుని ముందుకు సాగాలే తప్ప ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.

**పోలీసుల నుంచి భరోసా**

విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందని, వారిలోని ఉత్సాహం చూసి సంతోషంగా అనిపించిందని సీఐ కృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ల ఫోన్ నంబర్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మహిళా కానిస్టేబుళ్లు మౌనిక, దీక్షిత, కానిస్టేబుల్ శ్రవణ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి



- కోటపల్లి మండలంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య తనిఖీ
- ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్య పనుల పరిశీలన

**, మంచిర్యాల :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'ను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య ఆదేశించారు. సోమవారం మండలంలోని కోటపల్లి, మల్లంపేట, నీల్వాయి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరాను పరిశీలించారు. గ్రామాల్లో మురుగు కాలువలను నిత్యం శుభ్రం చేయాలని, ఇంటింటికీ చెత్త సేకరణ జరగాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నీల్వాయిలో నూతన పంచాయతీ భవనం, కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్, ఎంపీడీఓ కుమారస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బీటీ రణదివే వర్ధంతి

- లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్
- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి



**మంచిర్యాల :** సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బీటీ రణదివే 36వ వర్ధంతిని మందమర్రిలో ఎస్సీకేఎస్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల రాజలింగు, చల్లూరి దేవదాస్, యూనియన్ కమిటీ సభ్యులు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

